## కృష్ణపట్నంను సందర్శించిన అదానీ ఫౌండేషన్ సిఈఓ



**ముత్తుకూరు, జులై 19, ప్రభాతవార్త** అదానీ పౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ అభిషేక్ లఖ్టాకియా, సదరన్ రీజియన్ సిఎస్ఆర్ హెడ్ డాక్టర్ అనిల్ బాలకృష్ణన్‌తో కలిసి అదానీ ఫౌండేషన్‌కు చెందిన కృష్ణపట్నం సైట్‌కు శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో చేసిన పనులను ఆయన పరిశీలించారు. కృష్ణపట్నం గ్రామ పంచాయితీలోని రామ్ నగర్, ఆర్కాట్ పాలెం కృష్ణపట్నం గ్రామాలలో డాక్టర్ అభిషేక్ లఖటకియా డాక్టర్ అనిల్ బాలకృష్ణన్ వాటర్ ప్లాంట్ సౌకర్యాలను సందర్శించి వారిద్దరూ నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం కాపులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలను తెలుసుకున్నారు. అనంతరం అదానీ ఫౌండేషన్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేయడానికి మహిళా బృందం నిర్వహిస్తున్న సెంట్రల్ కిచెన్‌ను డాక్టర్ అభిషేక్ లఖటాకియాతో కలిసి డాక్టర్ అనిల్ బాలకృష్ణన్ ప్రారంభించారు. అలాగే ముత్తుకూరులోని అదానీ విద్యా మందిర్ పాఠశాలను సందర్శించారు. అక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ జె. శ్రీనివాస్ రావు అదాని జూనియర్ కళాశాల డాక్టర్ అభిషేక్, డాక్టర్ అనిల్‌లను పాఠశాలను పరిశీలించి పాఠశాల తీరు బాగుందని అభినందించారు. పాఠశాలల విద్యార్థులతో వారు ముచ్చటించారు. పాఠశాలలో, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఏకెపిఎల్ యొక్క పునరావాస, పునరావాస కాలనీల కాపులతో సంభాషించారు. అలాగే ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఆర్వో వాటర్ ప్లాంట్ సౌకర్యాన్ని, అంగన్‌వాడి సెంటర్ అదానీ చికిత్సా శాలను వారు సందర్శించారు. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఆదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా అదానీ వరల్డ్ స్కూల్‌ను వారు సందర్శించారు. వరల్డ్ స్కూల్ ప్రాధాన్యతను ప్రిన్సిపల్ సీరియల్ సత్యనారాయణ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఈవో జగదీష్ పటేల్ రాజేష్ రంజన్, వేణుగోపాల్, జి వేణుగోపాల్, కె. మృత్యుంజయ రామ్, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గంథమహోత్సవంలో పాల్గొన్న నారాయణ



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త – వైద్యం** నగరంలోని కోటమిట్టలో జరిగే రొట్టెల పండుగలో ప్రధాన ఘట్టమైన గంధ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. కోటమిట్టలోని అమీనియా మసీదులో మత పెద్దలు 12 బిందెలలో సాంప్రదాయ బద్ధంగా గంధం కలిపి ప్రత్యేక పూజలు చేశారు. బారాషషీద్ దర్గాలోని ఈద్గాలు, బారాషహిద్‌ల వీరత్వం, మహిత్యం పై ఫకీర్లు గానం చేస్తూ సాహన కృత్యాలు ప్రదర్శించారు. కడప దర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుసేనీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, బారా షహీద్ సమాధులకు గంథాన్ని లేపనం చేసారు. ఈ గంధ మహోత్సవానికి రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నారాయణకి, అజీజ్‌కు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. అల్లాహ్ దయతో నెల్లూరు జిల్లాతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయూరారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని నారాయణ ప్రార్థించారు. గంధోత్సవానికి తరలివచ్చిన భక్తులతో దర్గా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. బారాషాహిద్ వద్ద గ్రంధాన్ని అందుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన రాజరాజేశ్వరి అమ్మవారు



నెల్లూరు,జులై19 ప్రభాతవార్త–విద్య నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలతో శాకాంబరిగా అలంకరింగా , అమ్మవారిని భక్తులు దర్శించి తరించారు. ఉభయ కర్తలుగా కొలపర్తి వెంకటరమేష్ కుమార్, సువర్ణలక్ష్మీలు వ్యవహరించారు. ఈసందర్భంగా ఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతు ఆషాడ మాసంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఆరాదించటం వలన సర్వసుఖాలు పొందుతారిని భక్తులు విశ్వసిస్తారాన్నరు. భక్తుల సంఖ్య భారీగా ఉన్నఆ అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందని పేర్కొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఆలయ వ్యవస్థాపక దర్మకర్థ రత్నం జయరాం, ఆలయ ప్రధా అర్చకులు ఎస్.రఘురామమూర్తి, ఏవి.రామకృష్ణశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమిరెడ్డి ప్రత్యేకపూజలు



నెల్లూరు,జులై19 ప్రభాతవార్త–విద్య నగరంలోని స్థానిక దార్గమిట్టలో ఉన్న శ్రీ రాజరా జేశ్వరి అమ్మవారి అలయాన్ని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతు శాకాంబరి ఉత్సవం సందర్భంగా నేడు అమ్మవారిని దర్శించి ప్రార్థించటం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు. తోలుత ఆలయ అర చ్చకులు సోమిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆయనకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవం వేడుకలు



బుచ్చి జులై 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం గాంధీనగర్‌లోని శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో శుక్రవారం నుండి గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వేడుకగా ప్రారంభం అయ్యాయి. ఉదయం కాకడాహారతి, పూలంగిసేవ, క్షర పంచామృతాభిషేకం, గణపతిపూజ, పుణ్యాహవాచనం,ఋత్వికరణం, కలశస్థాపన, మండపారాధన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకం వేడుకగా నిర్వహించారు. మద్యహ్నం హారతి, తీర్ద ప్రసాద వితరణ, సంధ్యహారతి, భజన కార్యక్రమాలు,పల్లకీసేవ, శేజ్‌హారతి, తీర్ద ప్రసాద వితరణ నిర్వహించారు. ఉభయకర్తలుగా దర్శి వెంకట సత్యం, సుబ్బరత్నమ్మ, అల్లుళ్ళు,కుమార్తెలు క్రిష్ణం హరీష్ మణికంఠ, వెంకటసాయిలక్ష్మీ, గునుపూటి మాలకొండయ్య, సౌందర్యలు వ్యవహారించారు.సామూహికంగా శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు.భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కావలి-ఉదయగిరి రోడ్డులో అడవి జింక మృతి

**కావలి, జులై 19 ప్రభాతవార** కావలి–ఉదయగిరి రోడ్డులోని దొంగలగుంట డిఆర్ ప్లాట్ల మధ్య కంచెకు తగిలి అడవి జింక మృతి చెందింది. స్థానికులు గుర్తించి శుక్రవారం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఫారెస్ట్ అధికారులు రంగ ప్రవేశం చేసి మృతి చెందిన అడవి జింకను స్వాధీనం చేసుకున్నారు. మృతికి సంబంధించిన వివరాలను ఫారెస్ట్ అధికారులు సేకరించడంలో నిమగ్నమయ్యారు.



# నెల్లూరు రొట్టెల పండుగకు ఘన చరిత్ర

భక్తుల అపార నమ్మకానికి నిదర్శనం రొట్టెల పండుగ
ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగ నిర్వహణ
బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు
ప్రకటించిన సిఎం చంద్రబాబు నాయుడు
అమరావతి నుంచి వర్చువల్‌గా రొట్టెల పండుగను వీక్షించిన సిఎం
భక్తులతో మాట్లాడిన సిఎం
పాల్గొన్న రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం, ఎంపి వేమిరెడ్డి,
ఎమ్మెల్యే కోటంరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి









**నెల్లూరు అర్బన్, జులై 19, ప్రభాతవార్త** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు వందల ఏంళ్ల ఘన చరిత్ర ఉందని, భక్తుల అపార నమ్మకం, ప్రగాఢ విశ్వాసానికి నిదర్శనంగా రొట్టెల పండగ నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగను అమరావతి నుంచి వర్చువల్‌గా వీక్షించిన ముఖ్యమంత్రి పండుగకు విచ్చేసిన భక్తులతో మాట్లాడారు. ముందుగా 2014 నుంచి 2019 వరకు తమ ప్రభుత్వ హయాంలో దర్గాలో చేపట్టి పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సిఎంకి వవరించారు. రొట్టెల పండుగకు భారీగా భక్తులు విచ్చేస్తారని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. భవిష్యత్తులో దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ముఖ్యమంత్రిని మంత్రి నారాయణ కోరారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల క్రితం 12 మంది అమరవీరులు ఈ పవిత్ర పుణ్యస్థలంలో ప్రాణ త్యాగాలు చేశారని, ఆ వీరుల సమాధులు ఇక్కడ బారాషహీదులుగా ఏర్పాటయ్యాయని చెప్పారు. అప్పటి ఆర్కాట్ నవాబు తన భార్యకు ఆరోగ్యం బాగా లేనప్పుడు ఇక్కడ సమాధుల నుంచి మట్టిని తీసుకెళ్లి పూయగా ఆమె ఆరోగ్యం నయమైందని అప్పుడు ఆయన ఒక రొట్టెను తీసుకొచ్చి పంచడంతో నాటి నుంచి రొట్టెల పండుగ ప్రారంభమైనట్లు దర్గా ఔన్నత్యాన్ని ముఖ్యమంత్రి భక్తులతో పంచుకున్నారు. భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం రొట్టెలు పట్టుకున్న ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రొట్టెల పండుగ నిర్వహించే బారాషహీద్ దర్గాలో ప్రార్థనలు నిర్వహణకు రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పండుగలో పాల్గొనే భక్తులకు సిఎం శుభా కాంక్షలు తెలిపారు. ఈ క్షేత్రానికి ఉన్న పవిత్రత, శక్తి కారణంగా ఏడాదికి 10 నుంచి 15 లక్షల మంది రొట్టెల పండుగకు వస్తారని అన్నారు. కేవలం ముస్లిం సోదరులే కాకుండా హిందువులు కూడా రొట్టెలు మార్చుకుని తమ కోరికలు నెరవేర్చేకుంటారని అన్నారు. దేవుడిపై నమ్మకంతో ప్రపంచం నడుస్తుందని ఆ నమ్మకాలను, ఆచారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్రవేత్తలు కూడా ముందు రోజు వెళ్లి దేవుడికి దండం పెట్టుకుని తమ ప్రయత్నం విజయవంతం అయ్యేలా చూడాలని కోరుకుంటారని అదే నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కారణంగానే లక్షల మంది ఎంతో నమ్మకంగా జరుపుకునే రొట్టెల పండుగను 2014లో రాష్ట్ర పండుగగా ప్రకటించామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో దర్గాను, స్వర్ణాల చెరువును అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రార్థనా మందిరం నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి నారాయణ సిఎం దృష్టికి తీసుకురాగా దాని కోసం రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని రొట్టెల పండుగకు వచ్చిన భక్తులను సిఎం కోరారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని దీనినుంచి బయట పడి సంపద సృష్టి జరగాలని సిఎం అన్నారు. సంపద సృష్టి జరిగితే మళ్ళీ ఆ ఫలాలు పేదలకు సంక్షేమం ద్వారా పంచవచ్చని అన్నారు. ఖాజానా నిండేలా దేవుడిని ప్రార్థిస్తూ రొట్టెలు మార్చుకో వాలని నేతలను కోరిన సిఎం ప్రభుత్వ ఆదాయం పెరిగితే తిరిగి దాన్ని ప్రజల పైనే ఖర్చు పెడతామని చెప్పారు. రొట్టెల పండుగను రానున్న రోజుల్లో మరింత పెద్ద పండుగగా, ఘనంగా చేసుకుందామని భక్తులతో అన్నారు. విజయవాడ నుంచి వచ్చిన ఇద్దరు మహిళలతో మాట్లాడి వారి అనుభవాలు తెలుసుకున్నారు.తమ కోరికలు తీరడంతో తాము రొటెలు మార్చుకోవడానికి వచ్చామని ఆమహిళ లుచెప్పారు.భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు,మంత్రులకు సిఎం సూచించారు.

### - ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవా దాలు తెలిపిన షాబుద్దీన్

ఈ సందర్భంగా నెల్లూరు మన్సూర్ నగర్‌కు చెందిన షాబుద్దీన్ వర్చువల్‌గా ముఖ్యమంత్రితో మాట్లాడారు. దర్గా అభివృద్ధికి ఐదు కోట్ల కేటాయించడం పట్ల ముఖ్యమంత్రికి షాబుద్దీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కలెక్టర్, అధికారులందరూ సమన్వయంతో పని చేసి చక్కగా ఏర్పాట్లు చేశారని ముఖ్యమంత్రికి తెలిపారు. భక్తులందరూ కూడా సంతోషంగా పండుగకు వచ్చారని, తమతో మాట్లాడడం చాలా సంతోషంగా ఉందని షాబుద్దీన్ ముఖ్యమంత్రితో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనంరామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,స్థానిక శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు శాససనభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసి సేదు మాధవన్,అడిషనల్ కమిషనర్‌శర్మద,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,సిటి ప్లానర్‌దేవికుమారి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపినేత కోటంరెడ్డిగిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తా !



**కావలి, జులై 19 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని మత్స్యకారుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.

సంక్రాంతి లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయానికి మత్స్యకారులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభంతో పాటు మత్స్యకారులకు బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇక్కడే ఇకపై ఉపాధి లభిస్తుందన్నారు. తమిళనాడు జాలర్లు మన ప్రాంతానికి వచ్చి మన సంపదను దోచుకుపోతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులను కలిసి మన సమస్యలను తెలియజేస్తామన్నారు. మన మత్స్య సంపద దోచుకెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఎడి శ్రీనివాసులు, కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, మత్స్యకార కాపులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## కార్మికుల పొట్ట కొట్టొద్దు : సిఐటియు నాయకులు



**ముత్తుకూరు, జులై 19, ప్రభాతవార్త :** అ దోని కృష్ణపట్నం పోర్ట్ పని చేస్తున్న కార్మికల పై దుష్ప్రచారం చేసే కార్మికుల పొట్ట కొట్టొద్దని, లారీ డ్రైవర్లు శుక్రవాం మండల కేంద్రం లోని ప్రైవేట్ హోటల్‌లో విలేకరుల సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు కొండలు మాట్లాడు తూ పోర్ట్ కార్మికులపైన సిఐటియు వివక్షత ఎందుకు చూపిస్తుందో అర్థం కావటం లేదన్నారు. డ్రైవర్ల మధ్య చిన్న పాటి వివాదాన్ని పెద్ద చేసి సిఐటియు నాయ కులు సరికాదన్నారు. కార్మికుల మధ్య వివా దం ఉంటే సిఐటియు నాయకులు పిలిచి పరి ష్కరించాలి తప్ప 307 వంటి కేసులను పెట్టాలని చూడడం మంచి పద్ధతి కాదన్నారు. సిఐటియు నాయకులు అంటే మాకు గౌరవం ఉందని గతంలో కూడా మేము సిఐటియులో పనిచేశామని గుర్తు చేశారు. ఎవరికి ఇష్టం వస్తే వారు సిఐటియులో చేరవచ్చు తప్ప చేరలేదని వారిని హింసించడంసరికాదన్నారు.పని గం టల విషయంలో పోర్ట్ నిబంధన మేరకే జరు గుతున్నాయని ఎనిమిది గంటలు పనిచేసేం దుకు యాజమాన్యం నిర్ణయం తీసు కుందని కొంత మందిమా యొక్క అవసరాలకు నిమి త్తం 12 గంటలు పనిచేస్తున్నా మ న్నారు. కోర్టు యాజమాన్యం మా పైన ఎటు వంటి సమస్యలు ఎదురైన నేరుగా కార్మికులే యా జమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కరిం చుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.రాంబాబు, సురేష్ రెడ్డి, వెంకటసుమంత్ నరేంద్ర, మస్తానయ్య, జై రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**నెల్లూరు క్రైం, జులై 19, ప్రభాతవార్త** బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వేపల్లి కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికుల సమాచారంలో బాలాజీ నగర్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మృతదేహం నీళ్లలో గాని పూర్తిగా ఉబ్బిపోయి గుర్తు పట్టని విధంగా ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి బాలాజీ నగర్ సిఐ వీరా నాయక్ కేసు దర్యాప్తు చేపట్టారు.

## పలు ప్రాంతాలలో కరెంటు కోత

**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త – వైద్యం** 33/11 సరస్వతి నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవిరామ్ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సరస్వతి నగర్, రామ్ నగర్, ఓల్డ్ మిలిటరీ కాలనీ, క్రాంతి నగర్ పరిసర ప్రాంతాలలో ఉదయం 9.00నుండిమధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరానిలిపివేయడం జరుగుతుందనివిని యోగదారులు ముందస్తు చర్యలుతీసుకోవాలని, అత్యవసర విభాగంవారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్, డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ సోమశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దర్గా అభివృద్ధికి చర్యలు



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త – వైద్యం** బారాషహీద్ దర్గాను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రొట్టెల పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో భక్తులతో మాట్లాడారు. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో జరిగే రొట్టెల పండుగను రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పండుగ ప్రకటించడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారన్నారు. దర్గాను అభివృద్ధి చేయడానికి ఐదు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశామన్నారు. బారాషహిద్ బారాషహిద్ దర్గాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 2014 సంవత్సరంలో 20 కోట్ల రూపాయిలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం 4.5 కోట్ల రూపాయిలు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన 14 కోట్ల రూపాయల పనులను చేయకుండా గత ప్రభుత్వం నిరక్ష్యం చేయడం వల్ల నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. రాష్ట్రం సుభిక్షం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రొట్టెలను స్వర్ణాల చెరువులో తీసుకున్నారన్నారు. బారాషహిద్ దర్గాను రాబోయే రోజుల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం శ్రీధర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్ భాష, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో మాట్లాడిన బాబు

**నెల్లూరు జులై 19, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులనుద్దేశించి అమరావతి నుంచి వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మాట్లాడాడు. నెల్లూరు దర్గా నుంచి హజరైన రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి, ఎంపి జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ సేధు మాధవన్ రొట్టెల పండుగ ఘన చరిత్రను క్లుప్తంగా వివరించి, రొట్టెల పండుగ గొప్పతనంపై భక్తులతో మాట్లాడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేసారు. భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని బాబు అన్నారు.

## నగరపాలక పంచాయితీ కార్మికులకు ఇఎస్ఐ కార్డుల పంపిణి



**బుచ్చి జులై 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ నందు అప్కోస్ అవుట్ సోర్సింగ్ నందు పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు ఇఎస్ఐ కార్డులను నగర కమీషనర్ రమణబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పారిశుద్ద్య కార్మికుల కుటుంబసభ్యుల ఆరోగ్యం సరిగా లేనప్పుడు ఇఎస్ఐ ద్వారా ఖర్చులేకుండా హాస్పటల్‌లో ఉపయోగించుకోవచ్చునని ఆయన తెలిపారు. నిత్యం కష్టపడి పనిచేసే కార్మికులకు ఈ కార్డులు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. కార్మికులకు కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కార్మికులు, సిబ్బంది ఉన్నారు.

## సంగం బ్యారేజిని పరిశీలించిన ఆర్‌డిఓ మధులత



**సంగం జులై 19 ప్రభాతవార్త** సంగం బ్యారేజిని ఆత్మకూరు ఆర్‌డిఓ మధులత, తహసిల్దారు రమాదేవి పరిశీలించారు. రొట్టెల పండుగకు వచ్చిన యాత్రికులు సంగం బ్యారేజి వద్ద నీళ్ళలో దిగకుండా తగు చర్యలు తీసుకునే విషయం ఆర్‌డిఓ చర్చించారు. యాత్రికుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఓ సూచించారు. ఈకార్యక్రమంలో విఆర్ఓ సుధాకర్, సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రంలో 167.5 మిలియన్ కిలో పొగాకు పంట ఉత్పత్తికి అనుమతి



**మర్రిపాడు, జులై19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 2024-25పంటకాలానికి భారత పొగాకుబోర్డు తరపున 167.5 మిలియన్ కిలోల పొగాకు పంట ఉత్పత్తికి అనుమతి ఇవ్వడం జరిగిందని డిసిపల్లి రైతు సంఘం అధ్యక్షుడు గాలి నరసపనాయుడు తెలిపారు. భారత పొగాకు బోర్డు కేంద్ర కార్యాలయమైన గుంటూరు లో శుక్రవారం పొగాకు పంట ఉత్పత్తి ఈ సీజన్‌కు సంబంధించి పొగాకు పంట ఉత్పత్తి ఖరారు సమావేశం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈసీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 175మిలియన్ కిలోల పొగాకు పంట ఉత్పత్తికి పొగాకు బోర్డు తరపున అనుమతి మంజూరు చేయాలని తాము బోర్డు చైర్మెన్ యశ్వంత్‌కుమార్ దృష్టికి గతంలో తెచ్చామన్నారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపిన చైర్మెన్ రాష్ట్రంలో 167.5మిలియన్‌ల ఉత్పత్తికి అనుమతి ఇచ్చారు. ఈపంటకాలానికి ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని ఒక్కో బ్యారన్ కు 42.75క్వింటాలు పంట కొనుగోలుకు అనుమతిచ్చారన్నారు. ఎస్‌బిఎస్ రీజియన్‌లో 41.76క్వింటాలు, ఎంఎల్ఎస్ రీజియన్‌లో 41.25క్వింటాల కొనుగోలుకు అనుమతిచ్చారన్నారు. ఈ సంవత్సరం రైతులు పండించిన పొగాకు అధికారిక కొనుగోళ్ళు పూర్తయినప్పటికీ అదనపు కొనుగోళ్ళ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. భారత పొగాకుబోర్డు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ మంత్రితో తక్షణమే సంప్రదింపులు జరిపి అదనపు పొగాకు కొనుగోళ్ళలో రైతుల నుంచి ఎలాంటి అపరాధ రుసుము వసూలు చేయకుండా తగిన ఆదేశాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వీలైనంత త్వరలో పొగాకు వేలం కేంద్రాల్లో అదనపు కొనుగోళ్ళ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని రాష్ట్రంలోని వేలం కేంద్ర రైతు సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో యశ్వంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పొగాకుబోర్డు ఇడి ఎ.శ్రీధర్‌బాబు, బోర్డు అధికారులు, బోర్డు సభ్యులు , వ్యాపార ప్రతినిధులు , రైతు సంఘ నాయకులు , రాష్ట్రంలోని పలు వేలం కేంద్రాల రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారని నరసప నాయుడు తెలిపారు.

## 21న ఉచిత న్యూరాలజీ వైద్యశిబిరం

**బిట్రగుంట, జులై 19 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం గ్రామంలో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ రామలింగేశ్వర దేవస్థాన ప్రాంగణంలో ఈ నెల 21న ఉచిత న్యూరాలజీ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. న్యూరాలజీ ఆన్ వీల్స్ డాక్టర్ బిందుమీనన్ ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ బిందుమీనన్‌చే ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర తెలిపారు. ఈ శిబిరానికి ఆలిండియా హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ కూడా తన సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ సదవకాశాన్ని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కందుకూరులో ఎస్సీల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కందుకూరు/వలేటివారిపాలెం జులై 19, ప్రభాతవార్త :** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును శుక్రవారం నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో దళితులు ఘనంగా సన్మానిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావును టాప్‌లేని వాహనంలో ఊరేగిస్తూ చర్చి సెంటర్ నుంచి పామూరు బస్టాండులోని వెంగమాంబ పంక్షన్ హాలువరకు డప్పులు వాయిద్యాలు నృత్యాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల మేలు మరవలేనన్నారు. దళితులు అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు పలువురు నేతలు మార్గమధ్యంలోని బాబూ జగజ్జీవన్‌రామ్, డా॥ బీఆర్ అంబేద్కర్, ఎన్టీయార్ విగ్రహాలుకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం పంక్షన్ హాలులో సాయంకాలం 8గం॥ల ప్రాంతంలో సన్మానసభాకార్యక్రమం జరిగింది. దళితనేత కొండయ్య తొలిపలుకుతో సభప్రారంభమైంది. కార్యక్రమానికి సభాధ్యక్షుడు దళితనేత రాయపాటి శ్రీనివాసరావు ఎమ్మెల్యేని వేదిక మీదికి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండల టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మినరసింహం, వేముల గోపాలరావు, జె.నాగరాజులతోపాటు 5మండలాల్లోని తెదేపాకు చెంది వివిధహోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులతో పాటు మాజీ ప్రతినిధులను సైతం వేదిక పైకి ఆహ్వానించారు. వీరితోపాటు ఎస్సీ నేతలు బద్దిపూడి శిఖామణి, రెబ్బవరపు మాల్యాద్రి, బెంజమన్, లింగాబత్తిన మాల్యాద్రి, దార్ల సుబ్బారావు, లింగసముద్రం మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య తదితరులును సాదరంగా ఆహ్వానించారు. వక్తలు ఉపాన్యాసాలకు ముందు స్వర్గీయ ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదుపరి పలువురువక్తలు మాట్లాడుతూ అనితర సాధ్యమైన అద్భుత విజయాన్ని అందుకున్న యువనేత ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని దళిత సమాజ జీవనశైలిలో మార్పురావాలంటే ఎమ్యెల్యేగా మీకు అధికారం రావాలని ఆకాంక్షించామన్నారు. మా కోరిక మేరకు మీకు అధికారం వచ్చిందని మాసమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వక్తల ప్రసంగాల అనంతరంఎమ్మెల్యేని దళితనేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లె బాస ్కర్, సుదర్శి శ్యామ్, ఆర్టీసీఉద్యోగసంఘ నేత మాధవరావుతోపాటు నియోజకవర్గంలోని పలువురు దళితులు పాల్గొన్నారు.

# బారాషహీద్ దర్గాలో ఘనంగా గంధ మహోత్సవం



ఫోటోలు
నంద మాల్యాద్రి

## అల్లూరులో సబ్సిడీపై కందిపప్పు,బియ్యం పంపిణీ



**అల్లూరు, జూలై 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా ఆహార భద్రతలో భాగంగా అల్లూరు రాయాజీ వీధిలో పరిటాల సుధాకర్ కిరాణా షాపులో శుక్రవారం సబ్సిడీపై బియ్యం, కందిపప్పును అల్లూరు తహశీల్దార్ దుర్గేశ్వరరావు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ముందుగా సబ్సిడీపై బియ్యం, కందిపప్పును వినియోగదారులకు అందజేసి తహశీల్దార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులైన బియ్యం, కందిపప్పును సబ్సిడీపై అందిస్తుందన్నారు. కందిపప్పు కేజీ 160 రూపాయలు, 49 రూపాయలకు నాణ్యమైన బియ్యాన్ని అందజేస్తున్నారని ఈ అవకాశాన్ని అల్లూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులరెడ్డి, అలగర రమణయ్య, రామిశెట్టి కృష్ణచైతన్య, చెంతాటి రాజశేఖర్‌బాబు, గుమ్మడి పుట్టెయ్య, ఎస్.కె.కదీర్, పూల రవి, బిజెపి నాయకులు ఆమంచి కృష్ణప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కార్తీక్‌శర్మ, విఆర్వోలు కరీముల్లా, రంతుల్లా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆముదాలదిన్నె సచివాలయాన్ని పరిశీలించిన ఎంపిడివో శ్రీధర్

**కావలి రూరల్, జులై 19 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ ఇవోపిఆర్‌డి మహేశ్వరితో కలిసి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతి సచివాలయ ఉద్యోగి విధిగా హాజరు సకాలంలో నమోదు చేయాలని సూచించారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో పలు ప్రాంతాలను పరిశీలించారు. నీటి సంబంధిత వ్యాధులు డయేరియా తదితర వ్యాధులు సోకకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. రానున్నది వర్షాకాలం కావడంతో పలు వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మరింత మెరుగైన పరిణామాలు



**కోవూరు జూలై 19 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు చొరవతో రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మరింత మెరుగైన పరిణామాలు చోటు చేసుకుని భారతదేశంలోనే అగ్రగామిగా నిలవనున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు విద్యాపరమైన కిట్లు , బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాల కోవూరు నియోజకవర్గంలో ఫలితాల్లో ముందంజలో ఉందని, రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు రావాలని ఆకాంక్షించారు. చదువే సమాజాభివృద్ధిలో కీలకమని, ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కోవూరు నియోజకవర్గంలో ఉన్న ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాపరంగా తమవంతు సాయం చేసేందుకు తానుగానీ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గానీ ఎల్లవేళలా ముందంజలో ఉంటామన్నారు. ఈ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించే ఉపాధ్యాయులు ఉన్నారని, అటువంటి వారి సేవలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల తాము విజయవాడకు వెళ్లినప్పుడు విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఏ విధమైన ప్రమాణాల్లో విద్యను అందించాలో సమీక్ష కూడా జరిపారన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యాకానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్ వై. విజయ, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, పార్టీ నాయకులు విజయ్‌బాబు, అశోక్‌కుమార్, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, వేమారెడ్డి హరికృష్ణారెడ్డి, మసూద్‌బాయ్, జమీర్, సాధిక్, నాటకరాణి వెంకట్, తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కె. సునీల్‌రెడ్డి, వై. నాగరాజు, కొల్లా సుధాకర్‌రెడ్డిమల్లికార్జున్‌రెడ్డి, జి.వెంకయ్య, రమేష్ యాదవ్, బాలరవి,వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సుధాకర్, జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, హరిరెడ్డి, బీజేపీ నేత ఁసుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## వాటర్ ప్లాంట్ పరిశీలించిన అధికారులు

**కోవూరు జూలై 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఎంపీడీవో శ్రీరామాంజనేయులు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ వాటర్ ప్లాంట్‌లోని నీటి సాంద్రతతను పరిశీలించారు. క్రమం తప్పకుండా వాటర్ పరీక్షలను చేసిన తర్వాతే నీరు అం దించాలని ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు సూచించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులై ప్రజలకు అవగాహన కల్పించేలా సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఈవోపీఆర్‌డి నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి కరుణ ఉన్నారు.



## అలరించిన విజ్ఞాన మేళ,ఫుడ్ మేళా



**బుచ్చి జూలై 19 ప్రభాతవార్త :** నారాయణపురం పాఠశాలలోని విజ్ఞాన మేళా,ఫుడ్ మేళాలను యూత్ మరియు పేరెంట్స్ సహకారంతో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన మేళలో భాగంగా తరగతి గదిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠ్యాంశాలకు అణుగుణంగా తయారు చేసిన బోధనాభ్యసన సామాగ్రిని పాఠశాల ఆవరణంలో ప్రదర్శించారు. అలాగే పేరెంట్స్ అంగన్‌వాడీ, ఎం.డి.యు తయారు చేసిన ఆహార పదార్థాలను ఫుడ్ మేళాలలో ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని తిలకించేందుకు ఎంఇఒలు ఎం.బాస్కర్, విజయ రత్నం, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు బి.వి సుబ్బారావు, రాజ్యలక్ష్మీ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు విద్యార్థులు మేళాలలోని పాల్గొని ప్రదర్శనలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చెన్నయ్యను. ఉపాధ్యాయురాలు కల్పనను పేరెంట్స్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

## వసతి గృహాల్లో మరుగుదొడ్ల పరిశీలన



**కోవూరు జూలై 19 ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో మరుగుదొడ్లు పూర్తిస్థాయి లో మరమ్మతులకు గానూ ఇప్పటికే అంచనాలు వేయడం జరిగిందని, త్వరలో వాటికి సంబంధించిన పను లను దశలవారీగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి అన్నారు. కోవూరు లోని సాంఘిక సంక్షేమ ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహ సముదాయంలో ఉన్న మరుగుదొడ్లను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేలా సంక్షేమాధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 22 మండలాల్లో విద్యార్థులకు సం బంధించి విద్యాపరమైన కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, కొన్ని మండలాల్లో మాత్రం బ్యాగులు రావా ల్సి ఉందని, సోమవారం లోగా వాటిని కూడా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీనలో ఆమె వెంట ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, సంక్షేమాధికారి పద్మ, జ్యోతిరాణి, తదితరులు ఉన్నారు.

## ఉప్పాల వెంకట్రావును పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి రూరల్, జులై 19 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు ఆరోగ్య సరిగా లేక చికిత్స పొంది కావలి రూరల్ మండలం అల్లిగుంటపాళెంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు



**కోవూరు జూలై 19 ప్రభాతవార్త :** టీడీపీ కార్యాలయం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏపీ టీడీపీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావును శుక్రవారం , ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ పెంచలయ్య,ప్రత్యేకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించారు. పార్టీ నాయకులు, బాలరవి, నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**మర్రిపాడు, జులై19, ప్రభాత వార్త :** ప్రకృతిలో సమతుల్యా నికి తీవ్ర విఘాతంగా తయారైన ప్లాస్టిక్‌ను నిషేదించి ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలని నందవరం మోడల్ స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయిని పి.కళావాణి కోరారు. స్థానిక విద్యాలయంలో భారత స్కౌట్ గైడ్‌కు సంబంధించి వాణిజయరాం యూనిట్ తరపున శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేదం పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ లక్ష్మీనారాయణ, హిందీ ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో విద్యారంగానికి పెద్దపీట్ట



**కొడవలూరు జూలై 19 ప్రభాతవార్త :** చంద్రబాబు పాలనలో విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారు అని కాబట్టి పిల్లలకు విద్యపట్ల ఆశక్తి ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద వహించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరు మండలంలోని కొత్తవంగల్లు గ్రామంలోని పాఠశాల నందు శుక్రవారం విద్యార్తులకు విద్యా కిట్ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ నాయకుడు చెక్క మదన్‌మోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యా రంగంలో అధునాత బాటలు వేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ అని వెల్లడించారు. వీరు అనేక ఈ రంగంపై అనేక సమీక్షలు నిర్వహిస్తూన్నారు అని పేర్కొన్నారు. అయితే రాబోవు రోజులలో ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీనికి తోడు విద్యార్థుల క్రమశిక్షణలో ఉపాధ్యాయులు మరియు ఇంటిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం అని వివరించారు. తల్లిదండ్రులుగా మీ పిల్లలను పాఠశాల వరకు తీసుకుని రాండీ..! ఆ తదుపరి ఉపాధ్యాయులు వారివారి భాధ్యతలు నిర్వ హిస్తారని తెలియజేశారు. ఉపాధ్యాయులుగా ఉన్నప్రమాణాలతో కూడిన విద్యను పిల్లలకు అందించాలని కోరారు. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలు ఆర్థికంగా వారి తల్లిదండ్రులు బాదపడుతుంటారు కాబట్టి వారు పిల్లలకు తల్లిదండ్రులుగా ఇచ్చే ఆస్తి విద్య మాత్రమే అని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చెక్క మదన్‌మోహన్, చెక్కా నరయ్య, చెక్కా రఘురామయ్య, చెక్కా శూలంబాబు, పంగడాల మురళీ, చెక్కా గిరిబాబు, జోతి సమన్ కుమార్, చెదమాల పెంచలబాబు మండల నాయకులు ముంగమూరు శ్రీహరిరెడ్డి, కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కోడూరు బుజ్జి రెడ్డి, కోడూరు సుధాకర్‌రెడ్డి, గరిపాటిరాజేం ద్ర,కేతు వెంకటరమణారెడ్డి,ప్రాధానోపాధ్యాయులు రామ్‌కుమార్,మండల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## రొట్టెల పండగకు మూడవ రోజు భక్తజన ప్రభంజనం



**నెల్లూరు అర్బన్, జులై 19, ప్రభాతవార్త :** నెల్లూరు బరాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటెత్తారు. శుక్రవారం సుమారు మూడు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వర్షంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. ఈ మూడు రోజుల్లో 5 లక్షలకు పైగా భక్తులు రొట్టెలు పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్, జేసి సేధుమాధవన్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు తృప్తి వ్యక్తం చేస్తున్నారు. - పోలీసు కంట్రోల్ రూం సేవలు భేష్...దర్గా ప్రాంగణంలో ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలు అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 400 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధికులను అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం మెచ్చుకుంటున్నారు. - పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్...దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్త చెదారాన్ని తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాల పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. - వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలు భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మూడు రోజు సుమారు 600 మంది పైగా భక్తులకు బిపి, రక్తపరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య తెలిపారు. - అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ.. స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలు అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.- భక్తులందరికీ అన్నదానం..రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేయగా, రెండవ రోజు 80 వేల మందికి, మూడవ రోజు లక్ష మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఈస్టాంప్‌లను తొలగించాలి

## భారత ప్రభుత్వం విడుదల చేసే స్టాంప్‌లు ఇవ్వాలి



**కావలి, జులై 19 ప్రభాతవార్త :** ఈస్టాంప్‌లను తొలగించాలని, భారత ప్రభుత్వం విడుదల చేసే స్టాంప్‌లు ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ స్టాంప్‌ను తీసుకొచ్చారన్నారు. దీనివల్ల ఆస్తులకు సంబంధించిన భద్రతపై ఈస్టాంప్ పేపర్ ఒక నెలకెల్లా చినిగిపోతాయన్నారు. జగన్‌రెడ్డి భారత ప్రభుత్వానికి సంబంధించి వంద కోట్లు కట్టాల్సి వస్తుందన్నారు. ఈ జెరాక్స్ పేపర్లను వారి కార్యకర్తలకు ఇచ్చి తయారు చేసుకోమని తెలిపారన్నారు. చంద్రబాబునాయుడు పాత స్టాంప్‌లను వెంటనే పునరుద్దరించి జగన్‌రెడ్డి తప్పుడు విధానాలను అరికట్టాలన్నారు. సామాన్య ప్రజలకు 10,20,50,100 రూపాయల స్టాంప్‌లను అందించాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే కృత్రిమ సమస్యలను సృష్టించి పాత స్టాంప్‌లను ఇవ్వకుండా జెరాక్స్ పత్రాలను ప్రజల ముఖాన కొట్టారని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కాలనీలు రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్ వద్ద డబ్బులు తీసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందిని ఎదుర్కొన్నారన్నారు.అందుచేత ఈస్టాంప్ విధానాన్ని రద్దు చేసి పాత స్టాంప్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, వెంకటరత్నం, జెడ్డా వాసు, శ్రీనివాసులు, జ్యోతిజాన్, రాజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నందవరం మోడల్ స్కూల్లో చెట్లు నాటేందుకు 10వేలు వితరణ



**మర్రిపాడు,జులై19,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నందవరం మోడల్‌స్కూల్లో భారత స్కౌట్ అండ్ గైడ్‌కు సంబంధించి వాణిజయరాం యూనిట్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక విద్యాలయంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయిని పి.కళావాణి- మూర్తి దంపతుల కుమారుడు స్టీఫెన్ చామ్ తన పుట్టిన రోజు సందర్భంగా 10వేల రూపాయలను చెట్లు పెంపకానికి విరాళంగా ప్రకటించారు. యుఎస్‌లో ఎంటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న స్టీఫెన్ చామ్ ప్రతి సంవత్సరం తన పుట్టిరోజు సందర్భంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తన త్యాగ నిరతిని వ్యక్తం చేస్తున్నాడు. 21వ సంవత్సరం సందర్భంగా తాను సంపాదించిన నగదులో నుంచి 10వేల రూపాయలను నందవరం మోడల్ స్కూల్‌కు విరాళంగా ప్రకటించి చెట్లు నాటే కార్యక్రమానికి చేయూతనిచ్చారు. విద్యార్థి స్టీఫెన్ చామ్ దాన గుణాన్ని వారి తల్లిదండ్రుల త్యాగనిరతిని , విద్యాలయ ఉపాధ్యాయులు,ఎస్ఎంసి కమిటీ సభ్యులు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ లక్ష్మీనారాయణ, ఇంగ్లీష్ ఉపాధ్యాయిని కళావాణి, గణిత ఉపాధ్యాయులు సరసా శ్రీనివాసకుమార్, హిందీ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సుకు డ్రైవర్‌తో పాటు క్లీనర్‌ని కూడా తప్పనిసరి చేయాలి

**బిట్రగుంట, జులై 19 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులను చేరవేసే పాఠశాల బస్సులకు డ్రైవర్‌తో పాటు క్లీనర్‌ను కూడా తప్పనిసరిగా ఉపయోగించాలని ఆలిండియా హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీ బత్తుల రవిచంద్ర జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాళెంలో గురువారం స్కూలు బస్సును డ్రైవర్ వెనుకకు నడుపుతుండగా ఒక పాపకుప్రమాదవశాత్తు త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని అదే క్లీనర్ కూడా వుండి వుంటే ఇటువంటి ప్రమాదాలు జరగవన్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం మేల్కొని విద్యార్థులను పాఠశాలలకు చేర్చే బస్సులలో డ్రైవర్‌తో పాటు క్లీనర్ కూడా విధిగా వుండేలా చూడాలని కోరారు.

## గురు పౌర్ణమికి విశేష పూజలు

**ఉలవపాడు, జులై 19, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కే.రాజుపాలెం రత్నసాయి సురక్షిత మందిరంలో ఈనెల 21న గురు పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు రత్నసాయి సురక్షిత మందిర కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. శ్రీ మోక్ష సాయిబాబా మరియు శ్రీ శివైఖ్య రాజర్షి గురురామ్ రతన్‌జి ఆశీస్సులతో ఉదయం 5.15 నిమిషాలకు కాగడ హారతి, 6.30గంటలకు బాబా వారికి పంచామృతాభిషేకం, 8.30గంటలకు సాయి గాయత్రి నిత్య హోమము, 9గంటల నుండి కోండూరి వెంకట నరసింహం వారి భక్త బృందం చౌటపాలెం వారిచే నామ సంకీర్తన కార్యక్రమం, 11గంటలకు కావలి శ్రీ బాలకృష్ణ మూర్తి గారిచే గురు పౌర్ణమి విశిష్టత కార్యక్రమం, మధ్యాహ్నం 12గంటల నుండి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, సాయంత్రం 6.15 గంటల నుండి సంధ్య హారతి, 7గంటలకు పల్లకి సేవ, 9.30గంటలకు సేజ్ హారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు పాల్గొని సాయిబాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

## నేడు మండల సమావేశం

**వింజమూరు, జులై19, ప్రభాతవార్త :** వింజమూరు మండల సర్వసభ్యసమావేశం శనివారం జరుగుతుందని ఎంపిడిఒ రాజేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలాధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో పంచాయతీరాజ్, జలజీవన్, రోడ్డు-భవనాలు, నీటి పారుదల, గృహనిర్మాణం, విద్య , వైద్యం, తాగునీరు తదితర అంశాలపై సమీక్ష జరుగుతుందనా న్నరు. అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను రెండు సెట్లు మండల కార్యాలయంలో అందించాలన్నారు. ఈకార్యక్రమానికి ఎంపిటిసి సభ్యులు , సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## చెరువు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**వింజమూరు,జులై19,ప్రభాతవార్త :** వింజమూరు నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ పరిధిలోని చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఇరిగేషన్ డిఇ తమ్మినేని రమణరావ్ తెలిపారు. వింజమూరు సబ్‌డివిజన్ పరిధిలోని వింజమూరు, కొండాపురం, వరికుంటపాడు, దుత్తలూరు మండలాలకు చెందిన 132చెరువులకు గాను 141 పనులకు 13కోట్ల 11లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా సబ్‌డివిజన్ పరిధిలో మరమ్మత్తులకు గురైన చెరువు ఉరవకాలువలు, తూములు, చెరువుకట్ట మరమ్మత్తుల గుర్తించి ప్రతిపాదనలు పంపామన్నారు. ఈకార్యక్రమంలో ఎఇలు శ్రీనివాసులు , వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు



**సంగం జులై 19 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కర్నాటి పద్మావతమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఇఓపిఆర్‌డి అప్పాజి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ నేపద్యంలో వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పలు సమస్యలపై ప్రశ్నించారు. జగనన్న లేవుట్‌లోపైపులైను వేస్తే మా దగ్గర నిధులు లేవని పంచాయితీ లోపెట్టుకోమని చెప్పడం ఏమిటని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందే పంచాయితీలో నిదులు లేవు, నెలలోపు బిల్లులు ఇస్తామని ఇప్పుడు ఇలా చెప్పడం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనరల్ బాడి మీటింగ్ లో సమస్యలు చెప్పినా పరిష్కారం కావడం లేదు.అలాంటప్పుడు ఈ సమావేశం దేనికని ఆయన ప్రశ్నించారు. వెంటనే స్పందించిన ఇన్‌చార్జి ఎంపిడిఒ అప్పాజి ఇకపై అలా జరగదని సభ్యులు అడిగిన సమస్యలు ఏమి పరిష్కరించామో తెలియజేస్తామని వివరణ ఇచ్చారు.వెంగారెడ్డిపాళెం గ్రామంలో ట్రాన్స్‌కె హెల్ఫరు విదులకు సంక్రమంగా రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి మెంబర్ రావుల లక్ష్మీ, ఎంపిటిసి సభ్యులు,ఎంఇఒ మల్లయ్య,హౌసింగ్ ఏఇ,ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత ప్రణీత్‌ను అభినందించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, జులై 19 ప్రభాతవార్త** టీం సేవియర్స్ సేవలకు తగిన గుర్తింపు లభించిందని, టీం సేవియర్స్ సేవ, అవగాహన కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకర్షించాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో టీం సేవియర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జాతీయ అవార్డు గ్రహీత ప్రణీత్‌ను ఎమ్మెల్యే కావ్య దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత 8 సంవత్సరాల నుండి టీం సేవియర్స్ ద్వారా నల్లిపోగు ప్రణీత్ చేస్తున్న సేవలు ఎంతైనా అభినందనీయమన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని ఊటిలో జాతీయ అవార్డు దక్కడం కావలి బావుటాను ఎగురవేసినట్లయిందన్నారు. టీం సేవియర్స్ నిర్వహించే కార్యక్రమాలు హంగులకు, ఆర్భాటాలకు దూరంగా ప్రజలకు శ్రేయోదాయకంగా యువతకు ప్రేరణగా వుంటాయన్నారు. జనసేనాని పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో ప్రణీత్ ఈ సంస్థను ప్రారంభించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గంలో మెగా మెడికల్ క్యాంప్‌ను పెట్టే ఆలోచన వుందని వాటి విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కావలి జనసేన నాయకులు యం.వి.సిద్దుతో పాటు టీం సేవియర్స్ సభ్యులు మౌర్య, భార్గవ్, మణిదీప్, ఆకాంక్ష, కృష్ణవేణి, మేఘన, కరిష్మా, మోడరన్ స్టోర్స్ మద్దుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య

**కావలి రూరల్, జులై 19 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చినరాముడిపాళెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు రమేష్ ప్రమాదం కారణంగా తీవ్రంగా గాయపడి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చినరాముడిపాళెంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు సోమయ్యగారి రమణ, గుడిపల్లి నారయ్య, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరదాగా వాలీబాల్ ఆడిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

**కావలి రూరల్, జులై 19 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పర్యటిస్తుండగా చినరాముడిపాళెంలో యువకులు వాలీబాల్ ఆడుతుండటాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సరదాగా యువకులతో కలిసి వాలీబాల్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు సోమయ్యగారి రమణ, పులి కోటయ్య, యువకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి




**కావలి, జులై 19 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. కావలి సిఐటియు కార్యాలయంలో శుక్రవారం పట్టణ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడి సమావేశం తురక శీనయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. కార్మికులకు రావాల్సిన జనవరి, ఫిబ్రవరి నెలల హెల్త్ అలవెన్స్, గతేడాది డిసెంబరు నెల సమ్మె కాలం 16 రోజుల జీతంతో పాటు డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వాల్సి వుందని ఆయన తెలిపారు. డైలీ కార్మికులకు జీతాలు రాకపోవడంతో కుటుంబాలు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్, సమ్మె కాలం దాదాపు ఇప్పటికి ఏడు నెలలైనప్పటికీ బకాయిలు చెల్లించలేదన్నారు. మున్సిపల్ అధికారుల చుట్టు తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో కార్మికులు పలు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు, యూనిఫామ్, ఇతర వస్తువులు ఇవ్వాల్సి వున్నప్పటికీ సంవత్సరాలు గడిచినా ఇవ్వడం లేదన్నారు. కార్మికుల చేత పనులు మాత్రం చేయించుకుంటున్నారన్నారు. వారికి పనిభారం పెరిగిందన్నారు. కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలన్నారు. ఆగస్టు 5,6 తేదిలలో నెల్లూరులో జరగబోతున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు బిడదల మహేష్, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, జలదంకి బాబు, వై.క్రాంతికుమార్, ఎస్.ఆనందరావు, మహిళా కార్మికులు రాజ్యలక్ష్మి, జ్యోతి, పరుసు చిన్నమ్మ, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన 'దేశం'నేతలు



**వింజమూరు, జులై19, ప్రభాతవార్త :** వింజమూరు మండలం గుండెమడకల గ్రామం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు గోదాల వెంగళరెడ్డి , యువనాయకులు ఏలేశం ఉదయ్‌భాస్కర్‌రెడ్డిలు శుక్రవారం నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని కలిసి పూలబొకే అందజేశారు. ఉదయగిరి నియోజకవర్గంలోని గుండెమడకల గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## కౌలు రైతు కార్డుదారులకు అవగాహన

**వింజమూరు, జులై19, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిధిలోని బుక్కాపురం , వింజమూరు సచివాలయం-5 రైతు భరోసాకేంద్రం వద్ద కౌలురైతుకార్డు దారులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ఎఇఒ గాలి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ అర్హులైన వ్యవసాయ కౌలుదారులు కౌలుకార్డులు పొందేలా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓ యజమాని కౌలుదారులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆర్ఐ శిరాజ్ మాట్లాడుతూ గతంలో వ్యవసాయ సిబ్బంది, విఆర్ఒలు గ్రామాల్లో దండోరా వేయించి గ్రామసభలు నిర్వహించి కౌలు రైతులకు , భూ యజమానులకు అవగాహనకల్పించామన్నారు. కైలుదారులు కార్డులు పొందడం వలన రైతులకు వివిధరకాల సబ్సిడీ విత్తనాలు, పంట రుణాలు పొందవచ్చన్నారు. అపోహాలు వీడి కౌలుదారులు ప్రభుత్వం అందించే కార్డులు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో విఆర్ఒ కంచర్ల రమణయ్య, విఎఒ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో గడపడం తనకెంతో ఇష్టం



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** పాఠశాలలో చదివే విద్యార్థులతో గడపడం తనకెంతో ఇష్టమని ఈ సందర్భంగా వారి సమస్యలను పూర్తిగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించి ఏమైనా సమస్యలు ఉంటే వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో ప్రస్తుతం ఏయే వస్తువులు ఉన్నాయి.. బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది అనే విషయాలను విద్యార్థులను అడగడమే కాకుండా వసతి గృహ విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం మీకు భోజనం పెడుతున్నారా.. మరుగుదొడ్లు ఎలా ఉన్నాయి.. సకాలంలో మీకు భోజనం పెడుతున్నారా అనే విషయాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ వసతి గృహంలో విద్యార్థులకు వీపీఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రత్యేకంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థుల కరతాల ధ్వనుల నడుమ హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు ఇబ్బందిగా ఉందని వారు చెప్పడంతో యుద్ధప్రాతిపదికన ఇన్వర్టర్ ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. మీరు చక్కగా చదువుకుని పాఠశాలకు, వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్ వై. విజయ, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, పార్టీ నాయకులు విజయ్‌బాబు, అశోక్‌కుమార్, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, వేమారెడ్డి హరికృష్ణారెడ్డి, మసూద్‌బాయ్, జమీర్, సాధిక్, నాటకరాణి వెంకట్, తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కె. సునీల్‌రెడ్డి, వై. నాగరాజు, కొల్లా సుధాకర్‌రెడ్డిమల్లికార్జున్‌రెడ్డి,, జి. వెంకయ్య, రమేష్ యాదవ్, బాలరవి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సుధాకర్, జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, హరిరెడ్డి, బీజేపీ నేత ఏసుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## దేశ సాంకేతిక ప్రగతిలో ఇంజనీరింగ్ విద్యార్థులు భాగస్వాములు కావాలి




**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** విద్యార్థులు బాధ్యతాయుతంగా ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి దేశ సాంకేతిక ప్రగతిలో భాగస్వాములు కావాలని ప్రముఖ సైకాలజిస్ట్ వ్యక్తిత్వ వికాస నిపుణులు సీహెచ్ రమేష్‌బాబు పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండక్షన్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వస్తున్న నూతన సాంకేతికత మార్పులను అభివృద్ధికి అనుగుణంగా తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి సానుకూల దృక్పదంతో తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. చక్కని భావ వ్యక్తిత్వం ,రచనా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు అలవరుచుకుంటే అటువంటి వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇక్రాడ్ ఇన్ఫర్మేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ ఎల్. మౌనిక మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించే వరకు ఏకాగ్రతతో అవిరళ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనేకమంది భారతీయ సాంకేతిక నిపుణులు అమెరికా, బ్రిటన్, జర్మనీ, కెనడా వంటి సంపన్న దేశాల ఆర్థిక వ్యవస్థలను తమ నాయకత్వ ప్రతిభతో శాసిస్తున్నారన్నారు. అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర అధ్యయన శీలులై ఉండాలని పేర్కొన్నారు. సమాజ హితానికి ఉపయోగపడే ప్రాజెక్టు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి విజయశంకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డిలు పలు సూచనలు చేశారు.

## వైభవంగా సాయినాథునికి పూజలు



కోవూరు జులై 19 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో 22వ గురు పూర్ణిమ సప్తాహ మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సాయి సహస్ర నామార్చన, పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినామ సంకీర్తన, సత్సంగ కార్యక్రమాలను కన్నులపండుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలుగా మద్దూరు వెంకట సురేంద్ర దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## నాలుగు నెలల్లో చికెన్ వేస్ట్ కనుమరుగు



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో డిసెంబర్‌లోగా చేపలు పెంచే గుంటల్లో చికెన్ వేస్ట్ పూర్తిగా నిషేదించడం జరుగుతుందని, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం కోవూరులో ఆమె మాట్లాడుతూ ఈ చేపలు సాగు చేసే రైతులు కేవలం ఈ నాలుగు నెలల పాటు మాత్రమే గడువు అడిగారని, ఆ తర్వాత నియోజకవర్గంలో ఎక్కడా కూడా చికెన్ వేస్ట్ అనేది గుంటల్లో వేయకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రీచ్‌ల నుంచి రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ విధంగా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి పనులు ఎవరు చేసినా ప్రోత్సహించేది లేదన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వ ఎల్లవేళలా ముందంజలో ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. గత ప్రభుత్వంలోనే అక్రమాలు, దోపిడీలు, అరాచకాలు జరిగాయ న్నారు. వాటిని ప్రజలకు పూర్తిగా తెలియజేసేందుకే ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో దాదాపు 1.75 లక్షల ఎకరాలు భూ ఆక్రమణ జరిగాయని, ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు ఆక్రమించుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో రైతుల నుంచి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేశారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. గతంలో టీడీపీ పాలనలో ఉచిత ఇసుక విధనం ఉంటే దానిని రద్దు చేసి గత వైసీపీ ప్రభుత్వం నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేసిందన్నారు. ఇలాంటి భూదందాలు , సహజ వనరులను దోపిడీ చేసినందుకే వైసీపీ ప్రభత్వానికి ప్రజలే బుద్ధి చెప్పారన్నారు.

## ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో



ఉదయగిరి, జులై 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉతయగిరిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్వో రమేష్ నగర్ ఆకస్మికంగా తనిఖీ చేశరు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులతో మాట్లాడిన ఆయన వారికి అందుతున్న ఐద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి చెందిన సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధత విధులు నిర్వహంచాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగుల పట్ల మానవతా దృక్పథంతో నడుచుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను తనిఖీ చేసి అక్కడి స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులు ఎక్రే మిషన్ పనిచేయడం లేదని డయాలసిస్ యంత్రం వచ్చి నెలలు గడుస్తున్న వినియోగంలోనికి తీసుకు రాకపోవడానికి గల కారణాలు..సిబ్బంది విధులకు సరిగా హాజరు కావడం లేదని ఆయన దృష్టికి తీసుకవచ్చారు. ఆరోగ్య కేంద్రానికి తనిఖీకి వస్తున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది ప్రతి ఒక్కరు విధులుకు హాజరయ్యారని లేకపోతే అటెండెన్స్ తర్వాత కొంతమంది కనిపించకుండా పోయే పరిస్థితులు ఆస్పత్రిలో ఉన్నాయని ఆయనకు ఫిర్యాదు చేశారు. కారణాలను బట్టి పరిస్థితులు ఆసపత్రిలో ఉన్నాయని ఆయనకు ఫిర్యాదు చేశారు. కారణాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా వైద్య సిబ్బంది కచ్చితంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని చెడిపోయిన యంత్రాలు స్థానంలో వెంటనే వేరే యంత్రాలను ఏర్పాటు చేసే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణి ఎమ్మెల్యే



విడవలూరు, జులై 19, ప్రభాతవార్త: మండలంలో ఉన్న రెడ్డిపాలెం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అదే విధంగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తల్లిదండ్రులకు చేరవేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు విద్యార్థులకు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు అందజేశారు. అంతకముందు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. తదుపరి విడవలూరులో వెలసియున్న శ్రీ అంకమ్మ తల్లినిదర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవులవాసు, చెముకుల శ్రీనివాసులు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వంశి కృష్ణా రెడ్డి ,సత్యవోలు సత్యం రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, చేవూరు రాంప్రసాద్, అయ్యప్ప, దూది విజయ రాఠవన్, ఎస్ కే రఫీ, హిమాని భాష, కామేశ్వరమ్మ, భవానిపార్టీ కార్యకర్తలు పేదల పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ పేరును పలికే అర్హతకూడా కాకాణికి లేదు

### -అవాక్కులు చెవాక్కులు పేలితే సహించం
### -కల్తీమద్యం, ఫోర్జరీ కేసుల్లో ప్రధాన నిందితుడు కాకాణి
### -జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల ధ్వజం



**నెల్లూరు, జులై19 ప్రభాతవార్త-విద్య** కల్తీమద్యం, పోర్జరీ తదితర కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేరుకు కూడా పలికే అర్హత లేదని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక గోమతి నగర్ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ అధినేతపై అవాక్కులు చెవాక్కులు పేలితే జనసైనికుల ఆగ్రహానికి నియోజకవర్గం కాళీచేసి వెళ్లే పరిస్ధితి వస్తుందని హెచ్చరించారు. ఓ గిరిజన మహిళా సర్పంచి తమ సంతకాన్ని ఫోర్జరీ చేసి కోట్ల రూపాయాలను అన్యాయంగా దోపిడీ చేశారని డిప్యూటీ సిఎంకూ లేఖ రాయటం జరిగిందన్నారు. దీనిపై కాకాణి నిజాలు తెలుసుకోకుండా నోరు పారేసుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. మహిళల సక్షేమంకోసం, వారి రక్షణ కోసం తమ అధినేత రానున్న రోజుల్లో నూతన చట్టాలను తెస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కేవలం ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు కూడా పూర్తికాలేదని, అప్పుడే వైకాపా శ్రేణులు తమపై విష్టం చిమ్ముటం ప్రారంభించారని ఆరోపించారు. వైకాపా హయాంలో తప్పిపోయిన మహిళలను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 రోజుల్లోనే తిరిగి తీసుకురావటం జరిగిందని గుర్తుచేశారు. వైకాపా దరిద్రపు పాలనలో మహిళల రవాణా సాగిందని, సాక్షాతు ఇంటెలిజెన్ పేర్కొందని, ఫోర్జరీ కేసులో నిందులను మీరు కాదా అని ప్రశ్నించారు. కల్తీ మద్యం, కోర్టులో ఫైల్స్ మాయం, అక్రమ మైనింగ్ ఇటువంటి అవినీతి పాలనను ప్రజలు గమనించి తీర్పు ఇచ్చారని, మితి మీరిన గర్వంతో ఎగిసి పడిన కాకాణికి , వైకాపాపు ప్రజలు తగిన బుద్దిచెప్పారన్నారు. ఇప్పటికైనా కాకాణి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్, కే.కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, కాకుమురళీరెడ్డి, గుర్రం కిషోర్‌బాబు, సుధామాదవ్, కార్యాలయ ఇన్‌చార్జ్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి




కావలి, జులై 19 ప్రభాతవార్త వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం వల్ల ప్రాణరక్షణ వుంటుందని లోక్‌అదాలత్ చైర్మన్, న్యాయమూర్తి యం.శోభ పిలుపునిచ్చారు. కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి ట్రంకురోడ్డులో హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదుల సంఘం హాలులో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో లోక్‌అదాలత్ చైర్మన్, న్యాయమూర్తి యం.శోభ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని లేని యెడల జరిమానా విధిస్తారని తెలిపారు. హెల్మెట్ వాడకం వల్ల తలకు గాయాలు తగలకుండా రక్షించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరుశురాం, అడిషినల్ పిపి రామకృష్ణ, ఎపిపి మృదుల, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.సురేంద్రరెడ్డి, కార్యదర్శి జయప్రకాష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ మెంబర్ సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, న్యాయవాదుల గుమస్తాలు, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రి టి.జి.భరత్‌ను ఆహ్వానించిన రమేష్



కావలి, జులై 19 ప్రభాతవార్త కావలిలో ఆగస్టు 18న కావలి మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి పారిశ్రామిక మంత్రి టి.జి.భరత్‌ను ఆహ్వానించిన కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్. మంత్రి నివాసానికి వెళ్లి టి.జి.భరత్‌ను దుశ్శాలువతో సత్కరించి ప్రమాణస్వీకారోత్సవానికి రావాలని తటవర్తి కోరారు. అలాగే ఆర్యవైశ్య పెద్దలు మాజీ మంత్రి టి.జి.వెంకటేష్‌ను కలిసి దుశ్శాలువతో ఆయనను సత్కరించి ప్రమాణస్వీకారోత్సవానికి రావాలని ఆహ్వానించారు.

## ఏర్పాట్లను పరిశీలించిన నారాయణ

నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త - వైద్యం మత సామరస్యానిక ప్రతీకగా నిలిచిన నెల్లూరు బారషాహిద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగదూరు నారాయణ గురువారం రాత్రి పరిశీలించారు. దర్గాకు విచ్చేసిన మంత్రి నారాయణకు జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికరు. అనంతరం బారాషహీద్ దర్గాకు సంబంధించి రొట్టెల పండుగ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. దర్గా మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం దర్గాలో మంత్రి నారాయణ పర్యటించారు. ఎల్ఈడి స్క్రీన్లను పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రొట్టెల పండుగకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రొట్టెల పండుగకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు భద్రత చర్యలతో పాటు ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండాలని సూచించారు. ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, స్వర్ణాలచెరువులో నీటిశుభ్రతకు శ్రద్ధవహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెంట అబ్దుల్ అజీజ్, జేసి సేదుమాదవన్, ఇతర శాఖల అధికారులు, టిడిపి ముఖ్య నేతలు ఉన్నారు.

## దళితుల మధ్య చిచ్చు పెడుతున్నది ఆ నాయకుడే..

### అవినీతిని ప్రశ్నించినందుకే వివాదం..కోడూరుపాడులో ముదురుతున్న వివాదం



నెల్లూరు రూరల్, జులై 18, ప్రభాతవార్త రూరల్ నియోజకవర్గంలోని కోడూరుపాడు గ్రామంలో రోజు రోజుకు వివాదం ముదురుతుంది. దళితులు రెండు వర్గాలుగా విడిపోయి వివాదానికి తెరలేపుతున్నారు. నిన్న ఓ వర్గం నిర్వహించిన విలేకరుల సమావేశానికి సమాధానంగా ఈ రోజు మరో వర్గం దళితులు మీడియా ముందుకు వచ్చారు. అదే గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు ఉద్దేశపూర్వకంగానే దళితులు రాజకీయంగా ఎదగకూడదని కుట్రతోనే అన్యాయంగా అబండాలు వేస్తున్నారంటూ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ కోడూరుపాడు గ్రామ హరిజనవాడలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడఉతూ చింతల అశోక్ అనే దళిత నాయకుడు గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని నెపంతోనే అదే గ్రామానికి చెందిన ఓ సీనియర్ నాయకుడు కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడని అదే గ్రామానికి చెందిన దళితులు తెలిపారు. కరోనా కష్టకాలంలో ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించిన దళిత నాయకుడిని వేదించడం సరికాదన్నారు. గతంలో వచ్చిన వరదల సమయంలో నీటిలో మునిగి ఉన్న వారికి నేరుగా నిత్యవసర సరుకులు అన్నం పెట్టి ఆదుకున్న చింతల అశోక్‌పై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. కోడూరుపాడులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకుంటున్న ఆయనపై అదే గ్రామానికి చెందిన ఓ సీనియర్ రాజకీయ నాయకుడు వేధించడం సరికాదన్నారు. ఆయన ఇచ్చే డబ్బులకి మద్యానికి బానిసైనా కొంతమంది దళితులు ఓ వర్గంగా చేరి మా పై దాడి చేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. దళితుల మధ్య చిచ్చు పెట్టడం ఏంటని వారు ఆ నాయకుని ప్రశ్నిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన ఆ సీనియర్ నాయకుడు అతని కుమారుడు చేస్తున్న అక్రమాలను ఎదుర్కొన్నాడనే నెపంలోనే అతనిపై కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని వాళ్లు తెలిపారు. వెంటనే జిల్లా నాయకులు అధికారులు చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా, హరికృష్ణ, సువార్తమ్మ, అజయ్, దినేష్, ఏలయ్య, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.